

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 29 జూన్ 2024 11 పేజీలు




# వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం

- నారుమడులకు సిద్ధం చేస్తున్న రైతన్నలు...
- వర్షాలు సకాలంలో కురిస్తేనే అధికంగా వరిసాగు...
- "ఎగువ మానేరు" జలాశయం పైనే ఆయకట్టు రైతుల ఆశలు...
- గతేడాది 17వేల ఎకరాల వరి సాగు...!

సూర్య గంభీరావుపేట

తొలకరి తొలకరించింది. ఆరుద్ర కార్తె ప్రవేశించిన వారం తొలకరి జల్లులు పులకరించడంతో రైతులు వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు. వానాకాలం వరి సాగుకు సన్నద్ధమ వుతున్నారు. దుక్కులు దున్నుతూ తుకాలకు నారుమల్లు సిద్ధం చేసుకుంటున్నారు. నారు పోసిన ప్పటి నుండి నెలరోజుల తర్వాత నాటుకు వస్తుంది కావున వాతావరణాన్ని బట్టి నార్లు పోసుకుంటున్నారు. 2లో..



### వంద శాతం గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి

# రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

సూర్య తాల్వ శ్రీరాంపూర్

- అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కూనారం,శ్రీరాంపూర్ పి.హెచ్.సిను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2లో..



### నేడు కొండగట్టుకు రానున్న

# ఏ.పి డిప్యూటీ సీఎం పవన్

సూర్య మల్యాల 2లో..





# రోడ్డు ప్రయాణం నరకయాతన

- మల్లారెడ్డిపల్లి - చల్లూరుకు వెళ్లే దారి అస్తవ్యస్థం

సూర్య వీణవంక 2లో..




సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు






# వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం.....!

**సూర్య, గంభీరావుపేట**

వారం రోజుల నుండి వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు. ఈసారి తొలకరి వర్షాలు ఆలస్యం అవ్వడంతో జులుగా జనుము విత్తనాలు చల్లిన ఎండ వేడిమి కి వాతావరణ మార్పుల వలన ఆశించిన మేర పెద్దగా పెరగలేదు. గంభీరావుపేట మండలంలో గత వర్షాకాలంలో ఎగువ మానేరు జలాశయం ఆయకట్టు కింద బోరు బావుల దగ్గర కలిపి దాదాపు 17 వేల ఎకరాల వరి సాగు చేశారు. ఈసారి ఎగువ మానేరు జలాశయంలో నీటిమట్టం అడుగంటింది. ప్రస్తుతం 10 అడుగుల నీరు కూడా లేదు. ఈసారి ఆయకట్టు కింద వరి సాగు ప్రశ్నార్థకంగానే మారింది. వర్షాలు సమృద్ధిగా కురిస్తే ఎగువన కూడ వెళ్లి పాల్వంచ వాగుల ద్వారా నీరు వచ్చి చేరితేనే జలాశయం నిండుతుంది. వర్షాకాలం సమీపించి ఎన్ని రోజులు అవుతున్న ఆశించిన మేర వర్షాలు కురవక పోవడంతో కేవలం బోరుబావుల దగ్గర మాత్రమే రైతులు నారుమడులు సిద్ధం చేస్తున్నారు.కంది పెసర కూడా ఎక్కడ సాగు చేసిన దాఖలాలు కనిపించడం లేదు...

# వంద శాతం గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వంద శాతం గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని శ్రీరాంపూర్, కూనారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డ్, లేబర్ రూమ్, ఫార్మసీ, ల్యాబరేటరీలను పరిశీలించిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వివిధ సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజు నమోదవుతున్న ఔట్ పేషెంట్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, పోషకలోపం ఉన్న పిల్లల కేసులు, ఎన్.సి.డి. సర్వే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కూనారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జూన్ మాసంలో 20 మంది గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, 10 మంది గర్భిణీ స్త్రీల ప్రసవాలు నిర్వహించామని, 7 మంది పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందిస్తున్నామని వైద్యాధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్, చెక్ అప్ వంద శాతం జరిగేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని వైద్యులకు కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి రోజు జరుగుతున్న ఔట్ పేషెంట్ వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ఔట్ పేషెంట్ లకు పూర్తి స్థాయిలో చికిత్స అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మండలంలోని కస్తూర్బా గాంధీ, గంగారం, పెగడపల్లి, వెన్నంపల్లి, మంగపేట, గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో కలియదిరిగి మరుగుదొడ్లను సందర్శించారు. ఎప్పటికప్పుడు మరుగుదొడ్లను శుభ్రపరచాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృపా బాయి, కూనారం వైద్యాధికారి డాక్టర్ భావన, శ్రీరాంపూర్ వైద్యాధికారి మహేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టే అక్రమ సేకరణను అరికట్టాలి

**-సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలోని చికెన్ వ్యర్థాల సేకరణకు టెండర్ పిలవాలని, మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టే విధంగా కొంతమంది ముఠాగా ఏర్పడి అక్రమ సంపాదిస్తున్నారని, మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టే విధంగా వ్యవహరిస్తున్న అక్రమార్జనను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ నగరంలోని చికెన్ సెంటర్లలో వ్యర్థాలను మేయర్ అనువాయులు సేకరించి ఆంధ్ర ప్రదేశ్, ఇతర జిల్లాలకు అమ్ముకుంటు న్నారని అన్నారు. కొద్దిమంది ముఠాగా ఏర్పడి కోడి కాళ్లు,తలలు ఇతర వ్యర్థాలు సేకరించి వారానికి సుమారుగా 5 నుండి 7 లక్షల రూపాయల వరకు సంపాదిస్తున్నారని, మున్సిపల్ టెండర్ వేసి సేకరించడం ద్వారా నగరపాలక సంస్థ అభివృద్ధికి నిధులు చేకూరుస్తాయని అన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ గారు స్పందించి టెండర్ నిర్వహించాలని కోరారు. అలాగే నగరంలోని పలు ఆసుపత్రులలో,చికెన్, మటన్ సెంటర్లలోని పనికిరాని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారని, దీని మూలంగా వర్షానికి తడిసి దుర్వాసన వస్తుందని,మరి కొంతమంది మున్సిపల్ చెత్త బండిలో వేస్తున్నారని, ఇలాంటి వారిని గుర్తించి జరిమానులు విధించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నగర కమిటీ సభ్యులు పున్న%శీ% రవి, నాయకులు చెలికాని శ్రీనివాస్ అన్నారు.

# ఓపెన్ జిమ్ కి భూమిపూజ కార్యక్రమం

**సూర్య, కరీంనగర్ టౌన్**



కొత్తపల్లి మండల కేంద్రంలోని బద్దిపల్లి గ్రామంలో SGF నిధులతో ఏర్పా టు చేస్తున్న ఓపెన్ జిమ్ కి ముఖ్య అతిథిగా కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ పాల్గొని భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ సీనియర్ నాయకులు కోడూరి శ్రీనివాస్ గౌడ్,బద్దిపల్లి గ్రామ అధ్యక్షులు బత్తినీ గణేష్,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు అర మల్లేషం, మనోహర్, చంద్రయ్య, కనకయ్య, శంకర్,రవి,నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ ను పివి జిల్లా గా ప్రకటించాలి

**సూర్య, హుజూరాబాద్**



భారత మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల కర్త పివి నరసింహారావు 103వ జయంతి ఉత్సవం పివి హుజూరా బాద్ జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఘనంగా నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ భీమోజు సదానందం మాట్లాడుతూ హుజూరాబాద్ లో పివి నరసింహారావు ఉన్నత విద్యను అభ్యసించి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారు. హుజూరాబాద్ నుండి ఢిల్లీ వరకు తన ప్రస్థానాన్ని కొనసాగించారన్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఉన్న 14 మండలాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పివి నరసింహారావు పేరుతో హుజూరాబాద్ ను జిల్లాగా చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అందుకని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని పివి నరసింహారావు పేరుతో హుజూరాబాద్ ను వెంటనే జిల్లాగా ప్రకటించి ఈ ప్రాంత ప్రజలకు పివి కున్న అనుబంధాన్ని మరింత అభివృద్ధి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మాజీ ఎంపిపి పాడిశెట్టి వెంకటరాజం, తాటిపల్లి రాజన్న, డాక్టర్ విష్ణుదాస్ గోపాలరావు, వేల్పుల రత్నం, చందుపట్ల జనార్దన్, తనిలి సమ్మయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, సందెల వెంకన్న, అన్నాడి సత్తిరెడ్డి, రాం సారయ్య, రా%శీ% రాజేశ్వర్, ఠాకూర్ శివ దయాల్ సింగ్, ఎలబోతారం మాజీ సర్పంచ్ నమిండ్ల రవీందర్, కొయ్యడ అంజి, మార్త రవీందర్, లంకదాసరి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి జయంతి వేడుకలు

**సూర్య, హుజూరాబాద్**



హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం పివి జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పివి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అనేక ఆర్థిక సంస్కరణలు చేసిన మహానుభావుడని పీవీ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, ఎం.డి. అఫ్జర్, కొలిపాక శంకర్, నేరెళ్ళ మహేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, ఖాజీపేట శ్రీనివాస్, సందమల్ల బాబు, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, ఆలేటి సుశీల, మిడిదొడ్డి రాజు, చల్లూరి రాహుల్, దుబాసి బాబు, గంట కిరణ్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, మండ సాయి, చంద్రశేఖర్, ఉప్పు శ్రీనివాస్, ఎండి ఇమ్రాన్, నర్సింగ్, ఎండి రియాజ్, కదారి తిరుమల, ఎండి కరీమా, గొస్కుల రిబ్కా గడ్డం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రయాణం నరకయాతన

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామం నుండి చల్లూరు కు వెళ్లే దారి అస్తవ్యస్థం అయిందని, గత ప్రభుత్వం ఇసుక క్వారీలకు, గ్రానైట్ క్వారీలకు అనుమతివ్వడం వల్ల పరిమితికి మించి లారీలు నడపడం వల్ల రోడ్డు అధ్వాన్నంగా మారిందని యువ చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు కర్రె నాని యాదవ్, గ్రామస్థులు, యువకులు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ రోడ్డ గుంతలతో ఆర్టీసీ బస్సులు, ప్రయాణికులు, స్కూల్ పిల్లలు ప్రమాదలకు గురై ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాప్రతినిధులు ఓట్లు కోసం కాకుండా గ్రామాల అభివృద్ధి కి పాటుపడి రోడ్లను బాగుచేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# ఎన్టీపీసీ తాజ్ రెస్టారెంట్‌లో నాణ్యత లేని ఆహార పదార్థాలు

**సూర్య-గోదావరిఖని:**



ఎన్టీపీసీ ఎఫ్.సి.ఐ క్రాస్ రోడ్ సమీపం లోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌లో సానిటేషన్ సరిగా లేకపోవడంతో పాటు, ఆహార పదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలను నిర్వాహకులు పాటిం చడం లేదనే విషయాన్ని అధికా రులు గుర్తించారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా నగర పాలక సంస్థ సానిటేషన్ విభాగం అధికారులు సదరు రెస్టారెంట్ లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఫ్రిజ్ లో నిలువ ఉంచిన చికెన్, ఇతర ఆహార పదార్థాలను గుర్తించి నిర్వాహకులకు రూ. 20 వేలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో హెల్త్ అసిస్టెంట్ కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం అధినేత నివాసంపై దుండగుల దాడి సిగ్గుమాలిన చర్య

**- ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్**

**సూర్య, కరీంనగర్ టౌన్**



జాతిపిత మహాత్మాగాంధీని చంపిన హంతకులకు వత్తాసు పలుకుతూ, గాడ్సేను స్మరించే వారు, పొగిడే వాళ్లు దేశాన్ని పాలించవచ్చు కానీ, మన దేశానికి కు ఫ్రెండ్లీ దేశమైన పాలస్తీనాకు మద్దతుగా జై పాలస్తీన్ అన్నందుకు ఆకాశం ఊడిబడ్డట్లు రాద్ధాంతం చేసి తమ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై అర్ధరాత్రి దుండగులు దాడి చేయడం సిగ్గుమాలిన చర్యఅని, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్ అన్నారు. ఎంఐఎం అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ నివాసం పై దుండగులు దాడి జరపడాన్ని శుక్రవారం పత్రిక ప్రకటనలో ఆయన ఖండించారు. గాడ్సే వారసులను దేశం నుంచి బహిష్కరించే దమ్ము ఉందా, కనీసం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే ధైర్యం కేంద్ర ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. దేశం నుంచి ఇజ్రాయెల్ తో జరుగుతున్న యుద్ధంలో పాలస్తీనాలో అమాయక ప్రజలు చనిపోతున్న నేపథ్యంలో యావత్తు ప్రపంచ వ్యాప్తంగావివిధ దేశాధినేతలు నేతలు, ప్రజాస్వామిక వాదులు పాలస్తీనాకు మద్దతు పలక లేదా అనే ప్రశ్నించారు. తమ అధినేత ఓవైసీ రాజీనామాను కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఓవైసీ నివాసం వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం లోని విశ్వశాంతి హై స్కూల్ 2001-02 పూర్వ విద్యా ర్థులు తాము చదువుకున్న పాఠశాలలో తమ చిన్ననాటి పాఠశాల గుర్తులను జ్ఞాపకం చేసుకున్నారు.తదనంతరం తమకు విద్యను అందించిన గురువులను ఘనంగా సన్మానించారు. అప్పటి ఉపాధ్యాయులు తమ విద్యార్థుల అనుబంధాలను గుర్తుచేసుకుంటూ,తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ప్రధానోపాధ్యాయులు మచ్చ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమ శిక్షణ విలువలతో కూడిన విద్యను అందించాలని హితవు పలికారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగరాజం ,సురేష్, శేఖర్, రాంరెడ్డి, మైమున విద్యార్థులు ప్రసాద్,అబ్బూరి శ్రీనివాస్,రాడం శ్రీనివాస్ ,రాజేందర్,సురేష్,రాంరెడ్డి ,అందె రంజిత్, సరిత, నాగాంజలి ,రజిత, రాజ్యలక్ష్మి, శ్రీలత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డిఈఓని విధుల నుండి తొలగించాలి

## - ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ - డిఈఓ ఆఫీస్ ముట్టడి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని,అలాగే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏబివిపి డిఈఓ ఆఫీస్ ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ జరగక విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తుంది అని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.



ప్రైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ (పుస్తకాలు,యూనిఫామ్ ,బెల్ట్ టై) వంటి అమ్ముకుంటూ విచ్చలవిడిగా రాజ్యం ఏలుతున్నారని పలుమార్లు పుస్తకాలు అమ్ముతున్నారని ఆధారాలతో ప్రత్యక్షంగా అధికారులకు పట్టించిన నామమాత్రపు చర్యలు తీసుకుని ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే సొమ్ముకు అమ్ముడుపోతున్నారు. రాష్ట్రానికి ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రి నియమించకపోవడం పైన రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యారంగంపైన ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుంది. ఇకనైనా జిల్లా విద్యాధికారి మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకొని నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలకు గుర్తింపును రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా మెగా డీఎస్ఈ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సత్వరమే భర్తీ చేయాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలో 25% పేద మధ్య తరగతి



విద్యార్థులకు కేటాయించాలి. ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోలేని చేతకాని డిఈఓని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముద్దు నిద్ర విడాలని లేనిపక్షంలో సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు నగర కార్యదర్శి భామండ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్, మధు, ఎస్ ఎఫ్ ఎస్ జిల్లా ఇన్చార్జ్ నాగరాజు ,కార్యకర్తలు శ్రీ వర్ధన్ ,విగ్నేష్, రాజు, అరుణ్, ఆకాష్, ప్రశాంత్, ఉదయ్ హరి ఓం ,విష్ణు, వరున్ , సాత్విక్ పాల్గొన్నారు.

## పీవీ చేసిన సేవలను నేడు దేశమంతా కొనియాడుతున్నారు

### - డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసి ంహారావు జయంతి కార్యక్ర మాన్ని శుక్రవారం కరీంనగర్ జిల్లా కాంగ్రె స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహి ంచ డం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మాన కొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనా రాయణ, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ హాజరై పలువురు నాయకులతో కలిసి పీవీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దే శించి కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పరిచిన ఆర్థిక పితామహుడు పీవీ నరసింహారావు, బహుభాషా కోవిదుడు అయిన పీవీ ఈ దేశాన్ని ఆధునికంగా ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి గారైన వారు కరీంనగర్ బిడ్డ కావడం మనకు ఎంతో గర్వకారణం. వారు చేసిన సేవలను నేడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాకు ండా దేశమంతా కీర్తిస్తున్నారు. అలాంటి మహానేత జయంతి వేడుకలు నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, శ్రావణ్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, కొర్వి అరుణ్ కుమార్, వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, ముస్తాక్ హైమద్, పడి శెట్టి భూమయ్య, వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వెన్నం రజిత, కాడే శంకర్, రామిడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, నాగుల సతీష్, జనగామ సతీష్ రావు, మాదాసు శ్రీనివాస్, చింతల కిషన్, కుంభాల రాజ్కుమార్ ,పోరండ్ల రమేష్, నెల్లి నరేష్, మంద మహేష్, పర్వత మల్లేశం, హస్తపురం తిరుమల, రాచర్ల పద్మ, మమత, శిల్ప, హసీనా, బత్తుల రాజ్ కుమార్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, పరదాల లింగమూర్తి, జూపాక సుదర్శన్, చింతల ఎల్లారెడ్డి, అందే శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చొప్పదండి పిఏసిఎస్ సర్వ సభ్య సమావేశం

**సూర్య, చొప్పదండి**

జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి ప్రత్యేక సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి అధ్యక్షతన 29న శనివారం ఉదయం 9 గంటలకు చొప్పదండి సొసైటీ లో నిర్వహించబడునని సిఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టబడే రైతు భరోసా పథకానికి సంబంధించిన సూచనలు, సలహాలు సంఘ సభ్యుల నుంచి ప్రభుత్వం వారు కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సమావేశానికి సభ్యులందరూ తప్పక హాజరై రైతు భరోసా పథకానికి సలహాలు సూచనలు అందజేయాలని కోరారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఫుడ్ షేరింగ్ డే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పౌష్టిక కరమైన ఆహారం అందించాలని తద్వారా వారు ఉషారుగా ఉంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు . కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో "ఫుడ్ షేరింగ్ డే"ను పురస్కరించుకొని ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికకరమైన ఆహారాన్ని తీసుకోవడం వలన చాలా ధృడంగా ఉండడమే కాకుండా వివిధ పనులను ఉషారుగా చేపడుతామని చెప్పారు. చాలామంది ఆహారాన్ని చక్కగా తీసుకోకపోవడం వలన వివిధ సమస్యలు తలెత్తు తాయని, కార్యకలాపాలు అసంపూర్తిగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్ర కమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్మే లక్ష్యం , మహాలక్ష్మి పథకముపై కళా బృందాలచే అవగాహనా కార్యక్రమము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆర్టీసీ ఇటీవల ఈ సంవత్సరం ఉగాది నుండి వచ్చే సంవ త్సరం ఉగాది వరకు అమలు చేస్తున్న లక్ష్మే లక్ష్యం కార్యక్ర మములో భాగంగా కేటా యించిన అదనపు ఆదాయాన్ని ఆర్జించుటకుగాను ప్రతి ఒక్క ఉద్యోగి చేయవలసిన కృషిని గురించి, ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకము ద్వారా బస్సులలో ఏర్పడుచున్న రద్దీ దృష్ట్యా ప్రయాణీకుల నుండి సంస్థ ఆశిస్తున్న సహకారాన్ని గురించి అనగా ఫుట్ బోర్డ్ ప్రయాణం చేయకుండా వుండడం తద్వారాప్రమాదాల నివారణకు సహకరించడం, ఒకే బస్సులో క్రిక్కిరిన ప్రయాణము చేసే బదులు మరొకబస్సులో తమ ప్రయాణం కొనసాగించుటకు అవగాహన కల్పించుటలో భాగంగా శుక్రవారం డా. బి. ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ ప్రయాణ ప్రాంగణములో ఆర్టీసీ కళా బృందంచే అవగాహన పాటల రూపకంగా అవగాహన కల్పిచడం జరిగింది. ఈ కళా బృందంలో ఆర్టీసీ ఉద్యోగులు వి.ఎల్. నారాయణ, లక్ష్మణ్ ,సుజాత, దేవేంద్ర, సునీత, రామస్వామి మల్లేశం సభ్యులుగా వున్నారు. ఈ కళా బృందం వారం రోజులపాటు రీజియన్ లోని అన్ని డిపోలు, బస్ స్టేషన్ లలో ఈ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కళా ప్రదర్శనను వీక్షించిన రీజనల్ మేనేజర్ కరీంనగర్ ఎన్. సుచరిత,డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్ ) ఎస్. భూపతిరెడ్డి, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పి. రజినీ కృష్ణ ఈ బృందానికి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రయాణీకుల నుండి ఈ కార్యక్రమానికి మంచి స్పందన వుంటుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్ మేనేజర్ అంజయ్య,రెండవ డిపో మేనేజర్ మల్లయ్య, వీరస్వామి, నజీర్, కమల, ఇతర బస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు..

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పదోన్నతి కోసం 10 ఏళ్ల పాటు ఎదురు చూసి విసిగి పోయిన ఉపాధ్యా యులకు ప్రమోషన్లు రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని చెప్పడానికి ఈ పదోన్నతులే నిదర్శనం అన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలతో కోటలు కట్టింది తప్ప ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతికాలలోనే ఉపాధ్యా యులకు పదోన్నతులు కల్పించి ప్రభుత్వ రంగ విద్యపై ఉన్న మమకారాన్ని చూపిం దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలనే సదుద్దేశంతో నడుస్తున్న బడిబాట కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం హర్షణీ యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్య బోధన చేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు.

## చొప్పదండి మున్సిపాలిటీలో ని సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ను 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి హేమ కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పనులు నిలచిపోవడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని దీని వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. డైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చిన్న చిన్న వర్షాలకే రోడ్లు జలమయం అవుతున్నాయని, పెద్ద వర్షాలకు అయితే ఇండ్లు మునిగే పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని కమిషనర్ ను ఆమె కోరారు. అదేవిధంగా వర్షాకాలం వచ్చినందున సానిటేషన్ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని, దోమల నివారణ కై పట్టణంలోని పలు వార్డుల్లో నీటి నిలువలు లేకుండా చూడాలని, ఫాగింగ్, గడ్డి మందు చేయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను వేంటనే పరిష్కరించాలని ఆమె కోరారు.

## జీలుగతో భూసారం పెరుగుతుంది

### - ఏడిఏ గుండా సునీత

**సూర్య, హుజురాబాద్ రూరల్**



రైతులు తమ భూముల్లో భూసారం పెంపొందించేందుకు అంతర్గత పంటగా జీలుగ పంటను సాగు చేయాలని, దీని ద్వారా భూసారం పెరుగుతుందని హుజు రాబాద్ వ్యవసాయ శాఖ ఏడిఏ సునీత అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి, ఇప్పల నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీలుగ పంట సాగు వల్ల చౌడు నెలలు సారవంతం అవుతాయని, నీటి నిలువ పెరుగుతుందని, ఆ భూమిలో పండించే పంటలు అధిక దిగుబడి వల్ల వచ్చి రైతులు లాభాలు బాట పడతారని వివరించారు. రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించి ఇలాంటి పంటలను సాగు చేయడం వల్ల ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో చందుపట్ల సునీల్ కుమార్ రెడ్డి, ఏఈవో నరేష్, గూడూరు స్వామి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా పివి జయంతి

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ నాయకుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, భారత దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. ముఖ్యంగా కష్టకాలంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను తన తెలివితేటలతో, పరిపాలన దక్ష తతో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లిన గొప్ప పరిపాలనవేత్త అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి, పరుశరామారావు, వంగ రామకృష్ణ, పాతకాల అనిల్, దొడ్డ శ్రీకాంత్, దొడ్డ నవీన్, సదానందం, మైస సాంబయ్య, యాట్ల అశోక్, రాజ్ కుమార్, రమేష్, సుధాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.





ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## జగిత్యాల

శనివారం 29 జూన్ 2024



### లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల , లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల

# కోటి నవ దుర్గ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**సూర్య- కోరుట్ల**

పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లైన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ నూతన కార్యవర్గం బుధవారం రాత్రి జి జి ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. క్లబ్ అధ్యక్షులుగా లయన్ కుందారపు మహేందర్, సెక్రటరీగా లయన్ శ్రీగద్దె నరేంద్ర, ట్రెసరర్ గా లయన్ కొమ్ముల జగపతి రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే మహిళా క్లబ్ అధ్యక్షులుగా లయన్ పోతని శ్రీలత, సెక్రెటరీ గా లయన్ పొలాస గీతారాణి, ట్రెసరర్ గా లయన్ మంచాల రోజా రమణి ప్రమాణ స్వీకారం చేశారు. వీరి చేత ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మాజీ గవర్నర్ లయన్ చిదుర సురేష్ గారు ప్రమాణ స్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ గవర్నర్ లయన్ డాక్టర్ రేకుల విజయ , విశిష్ట అతిథిగా పాల్గొన్నారు .అలాగే జిల్లా నాయకులు లయన్ వాలేటి శ్రీనివాస్ రావు,లయన్ జయప్రకాష్ చాడ్డ,లయన్ సేగంటి నరేష్, గొండి వెంకట రమణ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రస్తుత రెండు



క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు లయన్ వనపర్తి చంద్ర మోహన్ – లయన్ రమ్య , లయన్ కుందారపు మహేందర్ – లయన్ ప్రేమలత, ట్రెసరర్లు కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్ – లయన్ రాధిక ,క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ గంద్ర దిలీప్ రావు ,నూతన రీజియన్ చైర్మన్ లయన్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రస్తుత జోన్ చైర్మన్ లయన్ అల్లాడి శోభ , నూతన జోన్ చైర్మన్ లయన్ ఆడేపు కమల క్లబ్ జిల్లా నాయకులు మాజీ రీజియన్ చైర్మన్లు లయన్ గుంటుక చంద్ర ప్రకాష్, లయన్ అల్లాడి ప్రవీణ్ కుమార్,లయన్ ఆడేపు మధు, లయన్ చాప కిషోర్,హంగర్ రిలీఫ్ జిల్లా కోర్ టీం మెంబర్ లయన్ ఎలిమిల్ల ఉషాకిరణ్, లయన్ వడ్డేపల్లి శ్రీనివాసన్,మాజీ జోన్ చైర్మన్లు గుంటుక సురేష్ బాబు, లయన్ చాప వందన,మాజీ ప్రెసిడెంట్ లు లయన్ డాక్టర్ అనూప్ రావ్, లయన్ అన్నం అనిల్,లయన్ గంద్ర అజయేం దర్ రావ్, లయన్ గుంటుక కవిత,మాజీ సెక్రటరీ లు లయన్ ఎక్కల్ దేవి సుధాకర్, కటుకం శంకర్, గుంటుకా మహేష్,ఏలేటి లక్ష్మారెడ్డి, పుప్పాల ప్రభాకర్, కనపర్తి శ్రీనివాస్,ఎలిమిల్ల రామ్ నారాయణ, జక్కని ధనుంజయ్, చౌకీ రమేష్ , తుమ్మన పెల్లి సత్యనారయణ, పడాల నారాయణ గౌడ్,బీమనతి రాధా కిషన్, బండి మురళి, బండి మహదేవ్, కొమ్ముల జీవన్ రెడ్డి, పిడుగు గుణా కార్ రెడ్డి, మండలోజు రవీందర్, పోల రఘు నందన్ , కొత్త విద్యా సాగర్, ఇల్లెందుల వెంకట రాములు, ఆడేపు వెంకటేశం, కోనేటి వెంకటేష్ ,పొలాస రవీందర్ , లయన్ డాక్టర్లుగంద్ర కేశవ్, అన్వేష్,భోగ శంకర్, పెండ్యాల రమేష్ ,ముక్క ఇంద్రనీల్, ఒడ్నాల నరేష్,గంద్ర రాధిక, గుంటుక వందన, గాజెంగి భారతి, కొమ్ముల నవ్య ,లియో క్లబ్ జిల్లా నాయకులు గుంటుక రవిరాజ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా పీవీ జయంతి వేడుకలు

**సూర్య మెట్‌పల్లి టౌన్:-**



మాజీ ప్రధాని పీవీ నరసింహశగౌడ్ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయ కులు ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు అంజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపెల్లి రాంప్రసాద్, పూదరి నర్సగౌడ్, కొమ్ముల తిరుపతి రెడ్డి, షేక్ మహ్మద్, సురేష్ గౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ ఎదుట గంగపుత్రుల ఆందోళన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల కలెక్టరేట్ ఎదుట గంగ పుత్రులు శుక్రవారం ఆందోళనకు దిగా రు. జగిత్యాల పట్టణ సమీపంలోని కం డ్లపెల్లి చెరువు వద్ద సెల్ టవర్ నిర్మించటాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని వాణినగర్, తులసి నగర్, పురాణిపేట్ కు చెందిన గంగపుత్రులు ఆందోళనలో పాల్గొనగా అనుమతులు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.

## పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**సూర్య మెట్‌పల్లి**



ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపి ణీ చేశారు. మండలంలోని మెట్ల చిట్టాపూర్, రంగారావు పేట, విట్టాంపేట ప్రభుత్వ పాఠశాలలో 250 విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ తెలిపారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిప్పెర నరేష్, చింటూ, రాజేష్, నాగరాజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో శు క్రవారం నిర్వహించారు. ఇందులో 35 మంది బాలికలు, 40 మంది బాలలు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 20 మంది బాలికలు, 20 మంది బాలలను జూలై 8న హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎంపికకు పంపడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో యువజన, క్రీడల శాఖ అధికారి కార్యాలయ సిబ్బంది లోకే రమేశ్ కుమార్, పేట జిల్లా అధ్యక్షులు పడాల విశ్వ ప్రసాద్, స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా సెక్రెటరీ లక్ష్మి రామ్ నాయక్, పీడీలు శ్రీనివాస్, రవీందర్, కృష్ణ ప్రసాద్, కోటేశ్వర్, అజయ్ బాబు, జమున రాణి, వేణు, మల్లేశ్వరి, భాస్కర్, వెంకటలక్ష్మి, కవిత, విద్యాసాగర్, విజయ ఇతర పిటిలు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన భజరంగ్ దళ్ నాయకులు

**సూర్య -కోరుట్ల**

దేశ వ్యాప్తంగా భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సేవ సప్త అని వారం రోజులు సేవ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలో ఈరోజు అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాములు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సేవ సప్త కార్యక్రమన్ని అన్ని గ్రామ, పట్టణ నగరలలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది అని అట్టి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అని అలాగే వారం రోజుల పాటు కోరుట్ల పట్టణంలో మరిన్ని సేవ కార్యక్రమలు భజరంగ్ కార్యకర్తలు నిర్వహించబోతున్నారు అని అన్నారు.భజరంగ్ దళ్ అంటే పోరాటాలే కాదు సేవ సంస్కార్ లో కూడా ముందు ఉంటుంది అనే దానికి ఈ కార్యక్రమలు నిదర్శనం అని అన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెటు ్టకుని సీజనల్ వ్యాధులైన మలే రియా, డెంగ్యూ వంటివి ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని 36 వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, అలాగే ఖాళీ స్థలాల్లో ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదన్నారు. కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ అధికారులకు రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## మస్కట్-దుబాయి సరిహద్దుల్లో తప్పిపోయిన జిల్లావాసి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ మల్లేష్ వారం క్రితం ఓమాన్ – యూఏఈ మస్కట్ – దుబాయి దేశాల సరిహద్దులో తప్పిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డిని శు క్రవారం కలిసి ఆయన సహాయాన్ని కోరారు. ఈమేరకు స్పందించిన జీవన్ రెడ్డి మస్కట్, దుబాయి లలోని భారత రాయబారులకు, కేంద్ర విదేశాంగ మంత్రికి, ముఖ్యమంత్రి కార్యాలయానికి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి 'ఎక్స్' ద్వారా ట్వీట్ చేశారు.

## అక్రమ కట్టడాల తొలగింపు

**సూర్య, కోరుట్ల టౌన్**



జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు కోరుట్ల పట్టణంలోని మద్దుల చెరువు లో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో నిర్మించిన అక్రమ కట్ట డాలను తొలగించారు. అట్టి ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మించిన నిర్మాణాలకు నోటీసులు జారీ చేసారు. ఇరిగేషన్ శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది పోలీస్ శాఖ, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా కలిసి అట్టి FTLలో నిర్మించిన అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాల భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా ఐటిఐ కళాశాల ఆధునీకరణ పద్ధతిలో స్వంతభవన నిర్మాణం చేపట్టడానికి కావలసిన స్థలాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శు క్రవారం పరిశీలిం చారు. వారి వెంట మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చేర్మెన్ పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, పీసీసీ సెక్రటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్ వివిధ హెూదా లో ఉన్న నాయకులు ఉన్నారు.

## దేశ దశ దిశను మార్చిన మాజీ ప్రధాని పి వి నరసింహ రావు

**సూర్య - కథలాపూర్**

దేశ దశ దిశను మార్చిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాని స్వర్గీయ పివి నరసింహ రావు అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర టానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన హయంలో దేశంలో అనేక సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించిన ఘనత ఆయనదని గుర్తు చేశారు.అభివృద్ధిలో పలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన మహా మేధావి అని అన్నారు.బాహు భాష కోవిదుడు గా పేరు గాంచారని తెలిపారు.అంతకు ముందు ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్య వర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం డి అజిమ్, మండల అధ్యక్షుడు కాయితి నాగ రాజు, మండల ఉపాధ్యక్షుడు వెగ్యరపు శ్రీహరి ,రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, ఎస్సి సేల్ మండల అధ్యక్షుడు పంబల శంకర్, బైరా మల్లేశం, కాటిపెల్లి భూమరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి చౌదరి, ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల సంతోష్, జవ్వాజి రవి ,ఉపసర్పంచ్ నారాయణ రెడ్డి వర్దినేని లింగరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దొమ్మటి అర్జున్ గౌడ్ ,తలారి మోహన్ ,రాజు, సి రికొండ రాములు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

### - విద్యార్థులతో మాటామంతి, ఉపాధ్యాయుడైన కలెక్టర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పాఠశాల అభివృద్ధి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ వెన్నంపల్లి, మంగపేట, పెగడపల్లి, కూనారం, గంగారం గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కాల్వ శ్రీరాంపూర్ లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ సంభాషిస్తూ



వారి విద్యాప్రమాణాలు, చదివే, రాసే సామర్థ్యాన్ని పరిశీలించారు. పిల్లలకు ఏకరూప దుస్తులు అందాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, పాఠ్యపుస్తకాలు వచ్చాయా వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు ఉపాధ్యాయునిగా పిల్లలకు క్లాసులు బోధించారు. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సదరు పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల అకాడమీ అధికారి డాక్టర్ పీఎం షేక్, జిసిడివో కవిత, మండల విద్యాశాఖ అధికారి సురేందర్, ఎంపీడీవో రామ్మోహన చారి, సంబంధిత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్స్, ఎపిపి పిఆర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103 వ జన్మదిన వేడుకలు

**సూర్య- పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ముందు పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరె సంతోష్,ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కమ్మరగోని చౌదరి గౌడ్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల ప్రవీణ్, పెద్దపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ లు కొమ్ము శ్రీనివాస్,సజ్జద్ భాయ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తి రాజయ్య, గుర్రాల రాజు, కలువల తిరుపతి,,గ్రామ శాఖ అధ్యక్షుడు పిన్ రెడ్డి సుధాకర్ రెడ్డి,మ్యాడగొని శ్రీనివాస్ గౌడ్,పిడుగు రాజారాం,సత్తయ్య పటేల్,రొద్ద దేవేందర్, ప్రకాష్ లు పాల్గొన్నారు.





## స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ ఈ.మల్లయ్య ను శుక్రవారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సన్మానించారు. ఈ నెల 30వ తేదీన ఆయన పదవీ విరమణ పొందుతున్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సందేవేన కుమార్, ఒర్రె సురేష్, కేశవేన మల్లేష్ పాల్గొన్నారు.

## నేడు తెలుకుంటలో పౌరహక్కుల దినోత్సవం

**సూర్య జూలపల్లి**

మండలంలోని తెలుకుంట గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో నేడు ఉ10.30 గం.లకు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించనున్నట్లు మండల తహసిల్దార్ బషీరుద్దీన్ తెలిపారు. అంటరానితనం, అస్పృశ్యత,కులనిర్మూలన చేపట్టడానికి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతినెల చివరి రోజున నిర్వహించే ఈ కార్యక్రమానికి వివిధ శాఖల మండలస్థాయి అధి కారులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు హాజరుకావాలని కో రారు.

# విధులకు గైర్హాజరు సక్రమంగా విధులు నిర్వహించండి

### -ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకోవాలని ఎపిఎ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. 2023 సంవత్సరం జనవరి నుంచి డిసెంబర్ వరకు 100 మస్టర్లు చేయని వారు ఈ సంవత్సరం లో మే నెల వరకు కనీసం 50 పనిదినాలు(మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు సెంటినరీ కాలనీ లోని సిఎన్ సీఓఏ క్లబ్ నందు శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఏపిఏ ఏరియాలో గైర్హాజరు అవుతున్న 180 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 120 మంది వారి కుటుంబ సభ్యులతో హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎందుకు గైర్హాజరు అవుతున్నారని ఆరా తీశారు. అనారోగ్య



సమస్యలు ఉన్నవారు సంబంధిత డాక్టర్ వద్దకు వెళ్లాలని, ఉద్యోగులు గైర్హాజరు హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతో పాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగోన్నతులు పొందుతున్న వారిని ఆదర్శంగా తీసుకొని విధులకు సక్రమంగా హాజరు కావాలని, సింగరేణి సంస్థ ఉద్యోగులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు పర్యవేక్షిస్తామని, ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ఎస్వోటూ జీఎం బి.సత్యనారాయణ, ఎఐటియుసి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జూపాక రాంచందర్, ఐఎన్టియుసి ప్రతినిధి ఎస్.సమ్మయ్య, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, డివైపిఎం హరీష్, సీనియర్ పి. ఓ లు మతీన్ హుస్సేన్, ఎల్.రవిచంద్ర, ఫిట్ సెక్రటరీలు కొమురయ్య, గంగాధర్ లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల స్కూల్ బస్సులను ఆపిన గ్రామస్తులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి విద్యార్థుల కోసం వచ్చిన ప్రైవేట్ పాఠశాలల స్కూల్ బస్సులను గ్రామస్తులు శుక్రవారం ఆపివేశారు. గ్రామంలోని పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లడం వల్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మూతపడే ప్రమాదం ఉందని ఏ ప్రైవేటు పాఠశాల స్కూల్ బస్సులు గ్రామానికి రావద్దని కొద్దిసేపు ఆందోళన చేశారు. అనంతరం గ్రామంలోకి వచ్చిన ప్రైవేట్ పాఠశాల బస్సులో నుండి కూనారం గ్రామానికి చెందిన విద్యార్థులను దింపివేసి బస్సును వెళ్లగొట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డొంకెన విజయ మొగిలి, ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి రాజమల్లు, మాజీ ఎంపిటిసి సాదన వేన కొమురయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి పై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని నిమ్మనపల్లి గ్రామం లో మండల వ్యవసాయ అధికారి అలివేణి ఆధ్వర్యంలో రైతులకు వరి ఇతర పంటలపై విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సూడో మోనాస్ , ట్రైకోడెర్మా విరిడీతో 10 గ్రాముల పొడిని ఒక కిలో పొడి విత్తనాలకు కలపాలని లేదా నాటు వేసే ముందు నారుమడి యొక్క వేర్లను అరగంట ట్రైకోడెర్మా విరిడి పొడిని కలిపిన నీటిలో నానబెట్టి నాటు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శిరీష, రైతులు వేల్పుల నంబయ్య , నరసింగం , మల్లికార్జున రావు మొదలైన రైతులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ లో డ్రై డే-ఫ్రైడే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ లో డ్రై డే-ఫ్రైడే నిర్వహించారు. గ్రామపంచాయతీలో జరిగిన శానిటేషన్ పనులను గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీఓ మూల సమ్మిరెడ్డి. పర్యవేక్షించారు. సలహాలు సూచనలు ఇచ్చారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చుట్టూ ప్రక్కల మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెండ్లి రమ్య,కారోబర్ కొండపర్తి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని తెనుగు వాడ, అమర్ నగర్, పోముదిరాజ్ కులస్తులు కలిసి ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఈ బోనాల పండుగను ముదిరాజ్ కులస్తులందరం కుడి ఎంత ఘనంగా డప్పు చప్పుల్లతో ఎంతో ఘనంగా నిర్వహించనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక సంపత్, గంగుల సంతోష్,భూతగడ్డ శ్రీనివాస్, తిరుపతి, మౌటం శంకర్, ఆశాలు, మాటం నర్సింహం,సంతోష్ తో పాటు ముదిరాజ్ కులస్థులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## నూతన కలర్ ప్రింటర్ ను ప్రారంభించిన జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా జిఎం కార్యాలయం లోని సర్వే విభాగం నందు సుమారు రూ.2.5 లక్షలతో కొనుగోలు చేసిన నూతన ప్లోటర్ కలర్ ప్రింటర్ ని శుక్రవారం ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఎజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన రెడ్డి, సివిల్ డిజిఎం పద్మరాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 29 జూన్ 2024




### అసైన్డ్ భూముల పై అధికార దుర్వినియోగానికి పాల్పడిన

# వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ**

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు.ప్రభుత్వ అధికారులను భయభ్రాంతులకు గురిచేసి సబ్బండ వర్గాలను మోసం చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది ,అసైన్డ్ ల్యాండ్ కమిటీలో ఆర్డీఓ,సంబంధిత అధికారులు ఉన్నప్పటికి తాను చెప్పిందే వేదంగా కేటీఆర్ పరిపాలన సాగింది.కేటీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి వేలాది ఎకరాల అసైన్డ్ భూమిని తన అనుచరులకు కట్టబె ట్టిండు.కేటీఆర్ పీఏ మహేందర్ రెడ్డికి ఆదర్శ వివాహం చేసుకుంటే ఐదు ఎకరాల అసైన్డ్ భూమి కేటాయించాడు.ఆర్డిఓ కు ఆర్టీఏ యాక్ట్ ప్రకారం దరఖాస్తు చేస్తే ఆదర్శ వివాహాలు చేసుకున్న వారికి ఎక్కడ కూడా భూమి ఇవ్వలేదని వివరణ ఇచ్చారు.మరి కేటీఆర్ పీఏకు ఆదర్శ వివాహంతో ఐదు



ఎకరాలు ఎలా కట్టబెట్టారో చెప్పాలి. ఆసెన్స్ కమిటీ ప్రకారం సంబంధిత గ్రామ పంచాయతీ తీర్మానం ఆర్డిఓ కు పంపిస్తే విచారణ చేసి భూమి కేటాయించాలి.అలాంటి నిబంధనలు పాటించకుండా 5 మండలాల్లో వందల ఎకరా లను తన అనుచరులకు కేటీఆర్ కట్టబెట్టిం డు.తన గుమాస్తా పత్రికలో పనిచేసే విలేఖర్లకు రెండు ఎకరాల చొప్పున అసైన్డ్ డ్ భూమిని కట్టబెట్టడంలో ఆంతర్యం ఏంటో కేటీఆర్ చెప్పాలి.మి గుమాస్తా పేపర్లో పనిచేసే వాళ్ళే నిజమైన విలేకర్లా,మిగితా పేపర్లో పనిచేసే వారు విలేకర్లు కదా, అర్హులైన అందరూ విలేకర్లకు రెండు ఎకరాల చొప్పున భూమి కేటాయిం చాలి.నువ్వు తప్పు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే ఊరుకొనే ప్రసక్తే లేదు,నీ వల్లే తప్పు జరిగిందనీ ఒప్పుకొని,అసైన్డ్ భూమిని ఎవరికైతే కేటాయించవో వాళ్లపై క్రిమినల్ కేసులకు సిఫార్సు చేయాలి.లేదంటే కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తం.మిగితా విలేకర్లకు న్యాయం జరిగే వరకు ఊరుకోము.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, ఎంపీటీసీ బైరినేని రాము, తంగళ్ళపల్లి పట్టణ అధ్యక్షులు నర్సింగం గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు మల్లేశం యాదవ్, సోషల్ మీడియా అధ్యక్షులు గడ్డ మధుకర్ చోటు, నియోజకవర్గ యువత అధ్యక్షులు చుక్క శేఖర్, తిరుపతి యాదవ్,సత్తు శ్రీనివాస్ రెడ్డి, అరేపేల్లి బాలు, మిరాల శ్రీనివాస్ చందు,చిలుక శ్రీనివాస్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారదామాతా అమ్మవారి దివ్యాశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే: ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



కర్నాటకలోని శృంగేరీ శారదాపీఠంలోని శ్రీ శారదా మాతా అమ్మవారిని శుక్రవారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా, వ్యాసోజ్జాల రాధాకృష్ణ శర్మ తో కలసి దర్శించుకున్నారు.అమ్మ వారికి సువర్ణ పుష్ప సేవ నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురా రోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.అనంతరం శృంగేరీ శారదాపీఠం పీఠాధిపతులు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతి స్వాముల వారిని దర్శించి స్వాముల వారికి భిక్షా వందనం,పాదపూజ నిర్వహించి ,ఫలాలు సమర్పించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా వేములవాడ దేవస్థానం అభివృద్ధి కొరకు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతి స్వాముల వారు పలు సలహాలు,సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన బాగుందని, రానున్న రోజుల్లో వారి పరిపాలన సుభిక్షంగా జరగాలని,రాష్ట్రం అభివృద్ధిలో ముందు కు పోవాలని దీవించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శృంగేరీ శారదాపీఠం పీఠాధిపతులు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధు శేఖర భారతి స్వాముల వారిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవాల్సిందిగా కోరగా దీనికి స్వామి వారు సానుకూలంగా స్పందించారు.

## ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండలం కొదురుపాక చెందిన పెంజర్ల దేవరాజంకు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు 1,30,000 రూపాయల ఎల్ఓసి నీ బాధితుని ఇంటికి వెళ్లి అందజేశారు ఈ సందర్భంగా ప్రమాద విషయాలను అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని అన్నారు. ఈ సందర్భంగా కూస రవీందర్ మాట్లాడుతూ ప్రమాద విషయం స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం విప్ శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు తెలుపగానే వెంటనే ఎల్ఓసిని మంజూరు చేసి అందజేశారని అన్నారు. ఈ సందర్భంగా వారికి కూస రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి నాయకులు నాగుల వంశీ, ఏనుగుల కనకయ్య ,బోలుమాల శంకర్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, బాలగోని శ్రీనివాస్, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, కత్తెరపాక రవీందర్ పెంజర్ల బాలమల్లు తదితరులు ఉన్నారు.

## నష్టపరిహారం పూర్తిగా చెల్లించిన తర్వాతే రైల్వే పనులు మొదలు పెట్టాలి

**సూర్య, తంగళ్లపల్లి**



నర్సింహులపల్లి గ్రామంలో 168, 169 సర్వే నంబర్ లలో 10 ఎకరాల భూమిలో రైల్వే లైన్ కోసం రెవిన్యూ అధికారులు 4 ఎకరాల భూమిని సేకరించి చెక్కులు పంపిణీ చేశారు. కానీ 168 సర్వే నంబర్ లో ఉన్న 3 బావులు, 1 బోర్వెల్ చెక్కులు రెవెన్యూ అధికారులు ఇవ్వడం లేదని వాటి కోసం ఎమ్మార్వో , ఆర్డిఓ ఆఫీస్ ల చుట్టూ 6 నెలలుగా తిరుగుతున్నామని ఎమ్మార్వో ని కలిస్తే ఆర్డిఓ ని ఆర్డిఓ ని కలిస్తే ఎమ్మార్వో అని కలవమంటున్నారని గ్యాదనవేని రాములు, పెద్ద నర్సయ్య, చంద్రయ్య, ప్రసాద్, ప్రశాంత్, బాలయ్య, కనుకయ్య,చిన్న నర్సయ్య, మధు రైతులు తెలిపారు.గురువారం రోజున రైల్వే అధికారులు మా భూమిలో పనులు మొదలు పెట్టారని బావులు, బోర్వెల్ డబ్బులు ఇవ్వకుండా పనులు ఎలా మొదలు పెడతారని రైతులు ప్రశ్నిస్తే రైల్వే అధికారులు నానా బూతులు తిడుతూ మీపై కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే తమ పనులు కొనసాగించాలని రైతులు డిమాండ్ చేశారు.

## ఘనంగా పీవీ నర్సింహారావు జయంతి వేడుకలు

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండల కేంద్రంలో భారత దేశ మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచిన కాంగ్రెస్ నాయకులు.పీవీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లార్పించిన నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, ఎంపీటీసీ బైర్నేని రాము, తంగళ్ళపల్లి పట్టణ అధ్యక్షులు నేరెళ్ల నర్సింగమ్ గౌడ్,సోషల్ మీడియా అధ్యక్షుడు గడ్డం మధుకర్,నియోజకవర్గ యువత అధ్యక్షుడు చుక్క శేఖర్,జూపెల్లి రాజేశ్వర్ రావు, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మిరాళ శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్ల ను తొలగించాలని తహశీల్దార్ కు వినతి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని ఆర్.అండ్.ఆర్. కాలనీ, చింతల్ ఠాణా గ్రామంలో అక్రమ లే అవుట్ లను తొలగించాలని శుక్రవారం తహశీల్దార్ కు చింతల్ ఠాణా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు.

## బహుభాషా కోవిదులు స్వర్గీయ పీవీ నరసింహారావు

**- కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలాధ్యక్షులు వకులాభారణం శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ రూరల్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని నూకల మర్రి గ్రామంలో శుక్రవారం రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభారణం శ్రీనివాస్ అధ్వర్యంలో తెలంగాణ ముద్దుబిడ్డ,మాజీ ప్రధాని, స్వర్గీయ పీవీ నరసిం హారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, పీవీ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వకులా భారణం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ బహుభాషా కోవి ధుడని, భారత దేశ ప్రధానిగా దేశ ప్రజలకు ఎనలేని సేవలు చేసిన వ్యక్తి అని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి పీవీ ఎన్నో సేవలు చేశారని కొని యాడారు. ఈ కార్య్ర కమంలో ఎంపీటీసీ బొడ్డు శంకరవ్వ-రాములు,రూరల్ ఎస్సీ సెల్ మండల అధ్య క్షులు రొండి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు పాలకుర్తి పరశురాములు, గుడిసె శంకర్, కృష్ణ, నాయకులు రోమాల ప్రవీణ్, సంపత్, రణ ధీర్, బొడ్డు బాబు, గంగరాజు,పింగల్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతాప రామకృష్ణ ను పరామర్శించిన ట్రస్ట్ సభ్యులు

**- పరామర్శ అనంతరం ఘన సన్మానం - వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శు క్రవారం గుండె శస్త్రచికిత్స చేయిం చుకున్న భాజపా జిల్లాధ్యక్షులు ప్రతాప రామకృష్ణను పరామర్శించి, త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. పరామర్శించి, సన్మానించిన వారిలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్,నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్,ప్రతాప నటరాజు,పాత సంతోష్, పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,రెండు లక్షల ఉద్యోగాల నియామకాలు ఎంత వరకు వచ్చిందని అన్నారు.నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని,మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7 నేలలు గడుస్తున్న నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం దురదృష్టకరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లికి వెళ్లి నామినేటెడ్ పోస్టులు కోసం, మంత్రివర్గం విస్తరణ కొరకు అధిష్ఠానంతో చర్చలు జరపడానికే సమయం సరిపోతుందన్నారు.ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను వెంటనే అమలు చేయాలేని పక్షంలో బిఆర్ఎస్ వి ఆధ్వ ర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు కొడం వెంకటేష్,రుద్రవేనీ రాకేష్ నడిమెట్ల సందీప్, ఒగ్గు అరవింద్,మిరియాల సంపత్,దండ్రపెల్లి కార్తీక్, మనువాడ నిఖిల్,వావిలాల సాయి,నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## అదుపుతప్పి ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తి మృతి..

**సూర్య, బోయినపల్లి.**

బోయినపల్లి మండలం కొదురుపాక శివారులో శుక్రవారం ఉదయం మహమ్మద్ రజాక్ తండ్రి ఇమామ్ (64) టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం పై వెళుతుండగా అదుపుతప్పి కిందపడిపోగా నుదుపైన రెండు చేతులకు కుడి కాలి బొటన వేలుకు గాయాలు అయినాయి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని కుమారుడు ఎండి ఖలీమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

# గంజాయి సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు

## -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ -గంజాయితో పట్టుబడిన నలుగురు వ్యక్తుల అరెస్ట్

## - నిందితుల వద్ద నుండి 4.7 గంజాయి,30 గ్రాముల గంజాయి చాక్లెట్స్ స్వాధీనం

## -నాలుగు మొబైల్ ఫోన్స్,రెండు ద్విచక్ర వాహనాలు సీజ్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయితో పట్టుబడిన నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. కరీంనగర్ జిల్లా బొమ్మకల్ గ్రామంలో రూమ్ లో కలిసి నివాసముంటున్న కలవేన ప్రవీణ్(22), బండి సాయి చరణ్(21) మీసా సాయిరాం(19) అనే ముగ్గుర ు వ్యక్తులు గంజాయి కి అలవాటు పడి తాము సేవించడమే కాకుండా సిరిసిల్ల, వేముల వాడలలో తమకు తెలిసిన వారికి అమ్ముతున్నారని ఎస్పీ వెల్లడించారు. ఈ క్రమంలో శుక్రవారం సిరిసిల్లలో గంజాయి అమ్మేందుకు వచ్చి కొత్త చెరువు వద్ద గల స్మశాన వాటికలో ఆగి తమకు తెలిసిన వారికి ఫోన్ చేశారని ఎస్పీ వెల్లడించారు.



నిందితుల వద్ద గంజాయి కోనేందుకు పేరుక వెంకటేష్(19), నార్ల అక్షయ్(18), అలెగ్జాండర్ జోసెఫ్(43) అనే ముగ్గురు నిందితుల వద్దకు చేరుకున్నారని ఆయన తెలిపారు.పోలీసులకు అందిన నమ్మకమైన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితులను పట్టుకునే గ్రామంలో బండి సాయి చరణ్ ,మీసా సాయి రాములు తప్పించుకొని పారిపోయారని మిగిలిన వారిని అదుపులోకి తీసుకున్నామని ఎస్పీ వివరించారు.నిందితుల నుండి 4.7 కిలోల గంజాయి, 30 గ్రాముల గంజాయి చాక్లెట్స్ తోపాటు నాలుగు మొబైల్ ఫోన్స్, రెండు బ్యాగులు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. పారిపోయిన ఇద్దరు నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. జిల్లాలో గంజాయి సేవించినా , విక్రయించినా కఠిన చర్యలు తప్పవని, యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనము చేసుకోవద్దని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.గంజాయితో తయారు చేసిన పదార్థాల గూర్చి సమాచారం తెలిసిన ట్లయితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలోఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ రఘుపతి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

# వరద నీటి సమస్యల పై అధికారులు అప్రమత్తంగా ఉండి...చర్యలు చేపట్టాలి

## - మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వరద నీటి సమస్యల పై అధికారులు అప్రమత్తంగా ఉండి...చర్యలు చేపట్టాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం రోజు వర్షాకాలం దృష్ట్యా నగరంలో తలెత్తే వరద నీటి సమస్యలు, తీస్కోవల్సిన జాగ్రత్త చర్యల పై మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆద్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. నగరంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎదురైన వరద నీటి ముంపు సమస్యల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. నగరంలో అధికారుల దృష్టికి వచ్చిన పలు సమస్యల పై వివరణ కోరారు. ఇంజనీరింగ్, పారిశుధ్యం అధికారులు గుర్తించిన వరద నీటి సమస్యలను మేయర్, కమీషనర్ దృష్టికి తెచ్చారు. దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం పై అధికారులకు సలహాలు సూచనలు చేస్తూ... మేయర్, కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ...




కరీంనగర్ నగరంలో కురిసిన 10 సె. మీ వర్షానికి వరద నీటి ముంపు సమస్య ఎక్కడ తలెత్తలేదన్నారు. గత అనుభవాలను దృష్ట్యా వరద ముంపు రాకుండ గతంలోనే తగు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. నగరంలో నూతనంగా ప్రధాన స్టాం వాటర్ డ్రైనేజీ నిర్మాణాలు చేయడం ద్వారా పెద్దగా వరద నీటి సమస్యలు ఎక్కడ జరగలేదన్నారు. కురిన వర్షానికి ఎక్కడైన కొత్తగా సమస్యలు వచ్చాయా అన్న కోణంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ పారిశుధ్యం ఎస్ఐ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు తెలిపారని అన్నారు. అధికారులు మా దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించామన్నారు. నగరంలో చేపట్టిన డ్రైనేజీ క్రిటికల్ గ్యాబ్ ద్వారా పలు చోట్ల వరద నీటి సమస్యలు వచ్చియున్నారు. డ్రైనేజీ నిర్మాణం లో పెండింగ్ లో ఉన్న క్రిటికల్ గ్యాబ్స్ ను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు.వర్షకాలం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పై స్పందించాలన్నారు. వెంటనె సమస్యను పరిష్కరించి ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీస్కోవాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కమీషనర్ స్వరూప రాణీ, ఈఈ యాదగిరి, డీఈలు ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు, ఏఈలు, పారిశుధ్యం ఎస్సై లు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ గా శ్రీ పంచముఖ,

# శ్రీ రామ సాయి 13వ వార్షికోత్సవ వేడుకలు

## - పూజ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ రామ సాయి దేవాలయ 13వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ నిర్వహించారు. వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి చక్రధర స్వామి , తాడు రిసుగుణాకర్ స్వామి, తిరునగిరి వాసు దేవ కుమార్ , లక్ష్మీ వర్ధన్ స్వామి, విష్ణువర్ధన్ స్వామి ల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు , హోమ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. దేవాలయంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ రామ సాయి దేవతా మూర్తులకు వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి పూజా కార్యక్రమాలకు మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమా నంతరం అనంతరం అన్న ప్రసాదాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర, సల్ల రాజయ్య, మల్లేశం, ఐతం వెంకన్న, మహేష్ , రమేష్ బూట్ల కర్ణాకర్, సిరిపురం శ్రీనివాస్, గడప శేఖర్, నూనె మధుసూదన్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, కొట్టాల శ్రీనివాస్, బొమ్మిడి విజయ్, చిందం అంజి, మృత్యుంజయం, సిద్దయ్య లతోపాటు కార్పొరేటర్ సల్లా శారద రవి, గోపు మల్లారెడ్డి, శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మహిళల భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# మీ ఆరోగ్యం ఎలా ఉంది, భోజనం ఎలా ఉంది అంటూ వృద్ధులను ఆత్మీయంగా పలకరించిన కలెక్టర్

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని వృద్ధుల ఆశ్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. ఆశ్రమంలోని వంటగది, స్టోర్ రూం, డైనింగ్ హాల్, ఆటలను ఆడుకునే గదిని పరిశీలించారు. అనంతరం మీ ఆరోగ్యం ఎలా ఉంది, భోజనం ఎలా ఉంది అంటూ వృద్ధులను ఆత్మీయ%శీ%గా పలుకరించారు. వారి గదిలో కూర్చొని యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వృద్ధులను అడిగారు. వృద్దులు నడిచేందుకు ఉపాధి హామీలో (వాకింగ్ ట్రాక్ )మార్గం వేయాలని అధికారులకు సూచించారు. రోజూ ఏ ఏ కూరలు పెడుతున్నారు? ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారా? అని వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూం లో అన్ని సరుకులు, ఫ్రిడ్జ్ లో ఆహార పదార్థాలు పరిశీలించారు. అనంతరం బద్దెనపల్లి లోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు.ఎంత మంది విద్యార్థులు హాజరు అయ్యారో రిజిస్టర్లో తనిఖీ చేశారు.విద్యార్థుల బరువును పరిశీలించారు. వంట గదిని పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ అంగన్వాడి లో 24 మంది హాజరు అయ్యారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ స్థానిక మండల పరిషత్ పాఠశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సీడీపీఓ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణిత గడువులోగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు.

## - కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



నిర్ణిత గడువులోగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు, తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జీఎల్ఎం లోని కులం, లింగం, తండ్రి పేరు మార్పు, టిఎం 33 మాడ్యూల్, ప్రభుత్వం సేకరించిన భూముల్లో సమస్యలు,పట్టాదార్ పాస్ పుస్తకం లేకుండా నాలా మార్పు, భూ సమస్యల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల నిర్ణిత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులు, వారు సమర్పించే డాక్యుమెంట్లు, రికార్డులతో ధ్రువీకరణ చేసి పరిష్కరించాలని, ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులు తిరస్కరించే సమయంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియ జేయాలని తాసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎండి జాహెద్ పాష, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నేడు కొండగట్టుకు రానున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**సూర్య మల్యాల**

నేడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొండగట్టు రానున్నారు మల్యాల మండలం ముత్యంపేటప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు శనివారంఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 11 గంటలకు కొండగట్టుకుచేరుకొని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గంటన్నర పాటు ప్రత్యేక పూజలు చేనునట్టు సమాచారం ఎన్నికల ముందు కొండగట్టులో వారాహి ప్రచారం వాహనాన్ని ప్రారంభించారు అప్పుడు అంజన్నకు మొక్కిన మొక్కలు చెల్లించుకుంటారు ఈ సందర్భంగా పోలీసులు ఎలాంటి సంఘటన జరగకుండా భద్రతనుఏర్పాటు చేశారు పవన్ కళ్యాణ్ రాకతో జనసేన నాయకులు అభిమానులు పెక్సీల ను ఏర్పాటు చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐదేళ్ల పాలన

**-సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు -పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**సూర్య-గోదావరిఖని:**
ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐదేళ్లపాటు జిల్లా ప్రజా పరిషత్ పూర్తిస్థాయిలో పాలన అందించడం జరిగిందని చైర్మన్ పుట్ట మధూకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టీపీసీ మిలీనియం హాల్ లో నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో పెద్దపల్లి జిల్లాలోని వ్యవసాయ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలకు సంబంధించి ప్రధానంగా చర్చించారు. సంబంధిత జిల్లా అధికారులు ఆయా శాఖలలో నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. వ్యవసాయ శాఖపై చర్చ జరుగుతుండగా, వానాకాలం పంట సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జూలై 30 లోగా ప్రభుత్వ హామీ మేరకు రైతు భరోసా నిధులు, రైతు కూలీలకు రూ.12 వేలు పంపిణీ చేయాలని, ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులు పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టాలని ఓదెల జెడ్పిటిసి గంటా రాములు ప్రతిపాదించగా, పాలకుర్తి జెడ్పిటిసి కందుల సంధ్యారాణి దానిని బలపర్చగా, సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సభ్యుల అంగీకారంతో ఆ తీర్మానాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఆమోదించారు. విద్యా శాఖపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలను, మన దగ్గర అందుబాటులో ఉన్న అనుభవం, నైపుణ్యం గల ఉపాధ్యాయుల వివరాలను తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని సూచించారు. గతంలో ప్రారంభించిన సీఎం అల్పాహార పథకం అమలు వివరాలను సభ్యులు ఆరా తీశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖపై జరిగిన చర్చలో సభ్యులు మాట్లాడుతూ.. పోషకాహార లోపం ఉన్న పిల్లలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. డయాగ్నస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా జరిగే వైద్య పరీక్షలపై సామాజిక మాధ్యమాలు, సిటీ కేబుల్ లలో విస్తృతంగా ప్రచారంచేయాలని, ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చుపెట్టుకుని ప్రైవేటు పరీక్షా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదనే సందేశం పంపాలని సభ్యులు సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ జూలై 4, 2024 తో స్థానిక సంస్థల గడువు ముగుస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఐదేళ్లలో 20 జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అమ్మ తనకు జన్మ నిస్తే, ఈ స్థాయికి ఎదిగేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణమని, ఈ ఇద్దరికీ తాను జీవితాంతం కృతజ్ఞతతో ఉంటానని అన్నారు. దేశంలోనే అత్యున్నత సభగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని తాను భావిస్తానని, అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, లోక్ సభలో ఎంపీలు మాత్రమే ఉంటారని, జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే అధికారులు ఉంటారని, ప్రజా సమస్యలపై విస్తృతంగా ఇక్కడ చర్చ జరుగుతుందని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి దశ, దిశ చూపించే ఎంపీలు, ఎమ్మెల్యేలు సర్వసభ్య సమావేశంలో పాల్గొంటూ క్షేత్ర స్థాయి సమస్యల పట్ల అవగాహన కల్పించుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ఐదేళ్లపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా కృషి చేశామని, దీనికి అధికారులు సంపూర్ణంగా సహకారం అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మధుకర్ చెప్పారు. అనంతరం జిల్లా అధికారులు జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ ను సన్మానించారు. ఇంకా ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో కె.నరేందర్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 19 సార్లు రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం మండలం ఎన్టిపిసి లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పెర్కారి శ్రీధర్ రావు 19 సార్లు రక్తదానం చేశారు. ఉపాధ్యాయుడు పెర్కారి శ్రీధర్ రావు తన కుమారుడు పెర్కారి సహృదయ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి యందు రక్తదానం చేశారు. వివిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం కంప్యూటర్స్ చదువుతున్న తన కుమారుడి పుట్టిన సంవత్సరమైన 2005 నుంచి ప్రతి ఏటా జూన్ 28 నాడు రక్త దానం చేస్తున్నాడని, అందులో భాగంగానే ప్రతి ఏడు లాగానే రక్తదానం చేశారు.. ఇప్పటికీ తన కొడుకు పుట్టిన రోజులకి 17 సార్లు చేశాడని, కరోనా సంవత్సరమున మాత్రం చేయలేదని తెలియజేశారు. ఇప్పటికీ మొత్తంగా 19 సార్లు రక్తదానం చేశాడని తెలియ జేశారు. ఇది అందరికీ స్ఫూర్తి కావాలని, తమకిష్టమైన వారి ముఖ్యమైన తేదీలలో రక్తదానం చేసిన రక్త కొరత లేకుండా అందరినీ ఆదుకున్న వారమవుతామని తెలియజేసారు.

## ఈవ్ టీజర్లకు నిపుణులచే కౌన్సెలింగ్

**-స్త్రీలు, విద్యార్థినుల పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని సూచన**

**-ఇబ్బందులు పెట్టే వారి పై చట్ట పరిధిలో కఠిన చర్యలు**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇక్కడి కమిషనరేట్ పరిది లో అమ్మాయిలను వేధింపు లకు గురిచేసిన 42 మంది ఈవ్ టీజర్లకు హైదరాబాద్ కు చెందిన మహిళా భద్రతా విభాగం నిపుణులు జూమ్ మీటింగ్ ద్వారా ఆన్లైన్ లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ మేరకు ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలను ఎలా గౌరవించాలి, వారి పట్ల ప్రవర్తించవలసిన తీరు, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట పరిధిలో ఎలాంటి శిక్షలు ఉంటాయి, సమాజంలో మహిళలను గౌరవిస్తూ బాధ్యత గల పౌరునిగా ఎలా జీవించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదని అన్నారు. స్త్రీలను గౌరవించడం ప్రతి ఒక్కరి వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, శ్రీరాంపూర్ మహిళా పోలీసు స్టేషన్ సీఐ రాజమౌళి గౌడ్, పెద్దపల్లి షి టీమ్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ జయంతి వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణ తీసుకొచ్చి దేశాన్ని ముందుకు నడిపించినటువంటి మహానుభావుడు పీవీ అని, భావి భారత పౌరులకు పివి చేసిన సేవలను గుర్తుండే విధంగా పాఠ్య పుస్తకాలలో ఆయన చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, వివిధ జిల్లా హెడ్ క్వార్టర్లలో పీవీ విగ్రహాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, మండల అధ్యక్షులు సతీష్ ,గాజుల రాజమల్లు పన్నాల రాములు, రాజలింగం, రాజయ్య కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారం తోనే పిల్లల ఆరోగ్యం.

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో 20-6- 2024 నుండి 30-06-2024 వరకి సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లల బరువులు ఎత్తుల మేళ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఐదు సంవత్స రాలలోపు పిల్లలను బరువులు ఎత్తులు కొలిచి,వాళ్ళ యొక్క స్థితిని తల్లులకు తెలియజెసి సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడి టీచర్లు పార్వతి,సువర్ణ,సహారా,సుజాత, బుజ్జమ్మ, అనురాధ, ఏఎన్ఎం రజిత,ఆశా కార్యకర్తలు సుమలత వనిత,లక్ష్మి,అనురాధ,రమాదేవి, గర్భిణీలు బాలింతలు సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో జ్యేష్టభిషేకం

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ అధికారులు అర్చకులు ఘనంగా జ్యేష్ట అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అష్టోత్తర 108కలశాల తో స్వామివారికి అభిషేకం నిర్వహించారుఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ ప్రధాన అర్చకులు జితేందర్ ఉప ప్రధానఅర్చకులు మారుతి ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మెడికవర్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పురపాలక సంఘ కార్మికుల, ఉద్యోగుల కోసం మెడి కవర్ హాస్పి టల్స్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి చేతుల మీదగా ప్రారంభించారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి హాజరయ్యారు.నిత్యం సిరిసిల్లను పరిశుభ్రంగా ఉంచడం,ప్రజలకు మంచినీటి సరఫరా అందించడం,వీధి దీపాల నిర్వహణ మొదలగు విధులను నిర్వహిస్తున్న క్రమంలో కార్మికులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నందున పనిలో ఉన్నప్పుడు చేతికి గ్లౌజులు,రబ్బర్ బూట్లు మొదలగు రక్షణ సామగ్రిని ఉపయోగించాలని ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయరాదని అన్నారు.సమాజంలో క్రియాశీలకంగా వ్యవహరించే మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల కోసం మెడ్ కవర్ హాస్పిటల్ వారు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల హాస్పిటల్ యాజమాన్యానికి,వైద్యులకు మా ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు భూక్య రెడ్డి నాయక్,మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రఘు, మెడి కవర్ హాస్పిటల్స్ వైద్యులు సిబ్బంది , మున్సిపల్ ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో శుక్రవారం పీవీ నరసింహారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బి లావణ్య పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడని దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు సేవలు చేసిన గొప్ప రాజకీయ నాయకుడని పేర్కొన్నారు. పీవీ నరసింహారావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించుటలో నిరంతరం పట్టుదల కృషితో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, అంజలి, అలేఖ్య, జగదీష్ ,శ్రీధర్, సత్యానందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు

**సూర్య -కోరుట్ల**

మాజీ ప్రధాని ఆర్థిక రంగ సంస్కరణలకు ఆద్యుడు బహుభాషా కోవిదుడు తెలుగు జాతి ముద్దుబిడ్డ భారతరత్న స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు 101 వ జయంతి ని కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతమ్ రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ లు పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు దేశానికికాంగ్రెస్ పార్టీ కి పీవీ నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ,ఎంబేరి నాగభూషణం, మ్యాకల నర్సయ్య ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,చిటిమెల్లి రంజిత్ గుప్త, దండవేని వెంకట్, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి, చిలువేరి విజయ్ ,గ డే ల అశోక్, తెడ్డు విజయ్ ,సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**– గ్రామాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి**

**సూర్య, రాయికల్**

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాలలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి ఎన్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలంలోని ఒడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప వైద్యాధికారి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసి,ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ స్టోర్,ల్యాబ్ ను,రిజిస్టర్లను పరిశీలించారు. " ఫ్రైడే డ్రై డే " కార్యక్రమంలో భాగంగా ఒడ్డేలింగాపూరు గ్రామంలో క్షేత్ర స్థాయిలో గృహాలను ఆరోగ్య సిబ్బందితో కలసి సందర్శించి, ప్రజలకు దోమల వల్ల సంభవించు మలేరియా, డెంగ్యూ, మెదడువాపు వ్యాధులు గురించి,ఇట్టి వ్యాధులు రాకుండా దోమల నియంత్రణకు చేపట్టు చర్యలను వివరించారు.ప్రతి మంగళ,శుక్ర వారాల్లో నిలువ వున్న నీటిని పారబోసి నీటి తొట్టిలను, పాత్రలను శుభ్రంగా కడిగి ఎండబెట్టి తిరిగి వాడుకోవాలని సూచించారు.నీరు నిలువ ఉంచే అన్నీ పాత్రలపై



మూతలను కప్పి ఉంచాలని వివరించారు.ఈ వర్షాకాలంలో త్రాగు నీరు కలుషితం అవటం వల్ల టైఫాయిడ్,కామెర్లు, కలరా,అతిసార,డయేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయని,కావున తాగునీటిని మరగకాచి చల్లార్చి త్రాగవలేనని లేదా క్లోరినేషన్ చేయబడిన సురక్షితమైన నీటిని తీసుకోవాలని తెలిపారు. తాజాగా ఉండే ఆహార పదార్థాలను భుజించాలని,ఎక్కువ నిలువ ఉంచిన ఆహార పదార్థాలను,హెూటల్,జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా వర్షాకాలంలో సంభవించు వ్యాధుల పట్ల వాటి నియంత్రణకు చేపట్టు కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే రామాజీపేట్ గ్రామ పంచాయతీని సందర్శించి,దోమల నియంత్రణ కోసం తయారు చేసే ఆయిల్ బాల్స్ తయారీని పరిశీలించి,వాటిని నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో గ్రామ పంచాయతీ సిబ్బంది,ఆరోగ్య సిబ్బందితో వేయించి ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే అల్లిపూర్ గ్రామం లో పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ,హెచ్.ఇ.ఓ శ్రీధర్,ఆరోగ్య పర్యవేక్షకులు టి. శ్రీధర్,ఫార్మసిస్ట్ దీపిక,స్టాఫ్ నర్స్ లు మౌనిక,స్వాతి,ల్యాబ్ టెక్నీషియన్ రాజమని, హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, ఏ.ఎన్.ఎం.లు దేవలక్ష్మి,లావణ్య,జలజ ,అశాకార్యకర్తలు, గ్రామ కార్యదర్శి మహేశ్ అధికారులు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావుకి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త,మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి వేడుకలను సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ వద్ద మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు పివి చిత్రపటానికి పూల మాలలు వేసి ధరణి వాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ, గౌడ్ సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు మీడియాతో మాట్లాడుతూ పీవీ నరసింహారావు తనదైన మేధోశక్తితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధిని గాడిలో పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.మన తెలంగాణ ప్రాంతానికి చెందిన పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం మనందరి గర్వకారణం అని,ఆయన స్ఫూర్తితో ప్రతి కార్యకర్త అకుంఠిత దీక్షతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు,ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్,గోలి వెంకటరమణ,నేరెళ్ల శ్రీకాంత్, వేముల రవి,కుడికియాల రవి,నీలి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని శుక్రవారం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ దర్శించుక ున్నారు ఈ సందర్భ ంగావారికి ఆలయ అధికారులు అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చంద్రశేఖర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆలయ అర్చకులు మారుతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గురుకుల విద్యాలయాలకు సంబంధించిన పలు టెండర్లు ఖరారు

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పారదర్శకంగా సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలకు సంబంధించి పలుటెండర్లు ఖరారు చేశామని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించి పలు అంశాలపై దాఖలైన టెండర్లను ఓపెన్ చేశారు. పెద్దపెల్లి జిల్లాకు సంబంధించి 6 సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలకు సరఫరా నిమిత్తం ఫుడ్ ప్రోవిజన్స్, కోడి గుడ్డు, చికెన్, పండ్లు, కూరగాయల సరఫరాకు సంబంధించిన టెండర్లను అదనపు కలెక్టర్ టెండర్ దారుల సమక్షంలో ఓపెన్ చేసి ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సాంఘీక సంక్షేమ శాఖ విద్యాలయాల సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ జే.జే.థెరిస్సా, డిపిసి సభ్యులు, ప్రిన్సిపాల్, టెండర్ దారులు, పాల్గొన్నారు.

## మౌళిక వసతుల కల్పన పెద్దపీట..

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం 19,34 వార్డుల్లో శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణ రావు మున్సిపల్, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణంలో త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. రానున్న వారం, పదిహేను రోజుల్లో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దాదాపు రూ. 30 కోట్ల పైచిలుకు నిధులు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణల కోసం జూన్ నుండి జులై మొదటి వారంలో టెండర్లను పిలిచి ఆగస్టు మొదటి వారంలోనే పనులు మొదలు చేసేలా కృషి చేస్తామని అన్నారు. అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చేసి, త్రాగు నీటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపల్లి పట్టణంలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## తోడేళ్ల దాడిలో దూడలు మృతి

**సూర్య కోనరావుపేట**



తోడేళ్ల దాడిలో రెండు దూడలు మృతి చెందగా మరో దూడకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో జరిగింది. బాధిత రైతు అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... ధర్మారం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి లచ్చిరెడ్డి గ్రామ అటవీ శివారులోని తన వ్యవసాయ పొలం వద్ద రోజు మాదిరిగానే ఆవు, గేదెలతో పాటు దూడలను కట్టేశాడు. ఉదయం పొలానికి వెళ్లి చూసేసరికి రెండు దూడలు మృతి చెంది, మరో దూడ తీవ్ర గాయాల పాలై ఉన్నాయి. స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో డీఆర్వో బాపురాజు, సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.దూడలను చంపిన విధానం, పాద ముద్రల నమూనాలను సేకరించి తోడేల్లు దాడి చేసినట్లుగా గుర్తించారు. వెటర్నరీ సిబ్బంది పంచనామా నిర్వహించిన అనంతరం మృతి చెందిన దూడలను ఖననం చేశారు. బాధిత రైతుకు సుమారు రూ.50వేలకు పైగా నష్టం జరిగినట్లు వాపోయాడు.



## అశోక్ వేముల ఆధ్వర్యంలో...
## రేషన్ కార్డులు మంజూరు చేయాలంటూ దీక్ష

**సూర్య-గోదావరిఖని:**

న్యూ ఇండియా పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు శుక్రవారం ఇక్కడి ప్రధాన చౌరస్తాలో పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 లక్షల నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు లేవని, వారంతా ప్రభుత్వ పథకాలకు నోచుకోకుండా దూరంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు నిరుపేదలు దూరంగా ఉంటే ఈ ప్రభుత్వం ఎవరి సంక్షేమం కోసం పనిచేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యూ ఇండియా పార్టీ బాధ్యులు అశోక్ వేముల ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్ష శిబిరంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు డాక్టర్ జెవి.రాజు, జనగామ లక్ష్మీనారాయణ, ములుగు వెంకటేశ్వర్లు, విక్రమ్ సింగ్, జనగామ తిరుపతి, గంట భవిత, హేమా ప్రియదర్శిని, ఉమా, అలాగే ఎం గోపాల్, ఫిరోజ్, సర్వర్ ఖాన్, రణవేణి లక్ష్మణ్, కట్కూరి సందీప్, ముడిమడుగుల మల్లన్న, ఎరుకల రాజన్న, నేరేటి శంకర్, ఓదెన్న, సురభి శ్రీధర్, శీలం శ్రీనివాస్, సుధాకర్, మంద రవి కుమార్, పద్మలత, యూట్యూబ్ కళాకారులు మేకల శ్రీకాంత్ యాదవ్, పురెళ్ళి గురుమూర్తి, కొల్లూరి ప్రసాద్, కాంతమ్మ, మమత, వరలక్ష్మి, ఆకాంక్ష, సారమ్మ, బతుకమ్మ, శోభ, శంకరమ్మ, నరసమ్మ, శాంతమ్మ, పోచమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని యాచకుడు చికిత్స పొందుతూ మృతి

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**

**సూర్య, వేములవాడ**




రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోఒక గుర్తు తెలియని యాచకుడు, వయసు అందాదా(45 సం.) తెల్ల గళ్ళ చొక్కా, నీలం రంగు షాట్ ధరించి ఉన్నాడని, అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో సదరు గుర్తు తెలియని వ్యక్తి గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అనారోగ్యంతో శుక్రవారం మరణించాడని సదరు మృతుని వివరాలు ఏమైనా ఎవరికైనా తెలిసినట్లయితే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో సంప్రదించి, సమాచారం అందించాలని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ వెల్లడించారు.

## గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై ఉక్కు పాదం...సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి.

**సూర్య మెట్‌పల్లి:-**

సర్కిల్ పరిధిలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని గ్రామాల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను విక్రయించిన వారిపై, అలాగే సేవించే వారిపై ఉక్కు పాదం మోపుతామని సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, దాబాల్లో మద్యం విక్రయించిన, గ్రామాల్లో పేకాట ఆడిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గోదావరి నది, వాగుల నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలించే వాహనాల యజమానుల తో పాటు డ్రైవర్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో వీడీసీలు అనధికార కార్యక్రమాలు చేపట్టిన, వేలం పాటలు నిర్వహించిన చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తులు అవసరం లేకుండా నేరుగా వచ్చి సమస్యను తెలియజేసి న్యాయం పొందాలని అన్నారు. గ్రామాల్లో పెద్దమనుషులు పంచాయతీలు నిర్వహించి ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలను చేపట్టే వారిపై ఉక్కు పాదం మోపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా 10 రోజుల్లో పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు మంజూరు



చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. జూలై 10 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణంగా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపీడీవోలు పరిశీలించి ధృవీకరించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని, అవసరమైన చోట అదనపు నిధులకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ప్రస్తుతం మనం చేసిన పనులు మరో 10సంవత్సరాల వరకు ఉపయోగపడే విధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా పీవీ జయంతి వేడుకలు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్ మండలంలో ఘనంగా తొలి తెలుగు తెలంగాణ స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను వేములవాడ అర్బన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నంది కమాన్ వద్ద పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య మాట్లాడుతూ పీవీ నరసింహారావు అనేక ఆర్థిక సంస్కరణలు చేశారని,వారు భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక వ్యక్తి కుటుంబానికి18 ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదని,భూ సంస్కరణలు చేసిన ఘనత పీవీ నరసింహారావుదే అని, ఉమ్మడి కరీనగర్ నుండి కామారెడ్డి వరకు రైల్వే లైన్, వరద కాలువ పెద్దపల్లి లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించింది అప్పటి స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వనపట్ల ప్రభాకర్ రెడ్డి,ఎర్రం ఆగయ్య కత్తి కనకయ్య వనపర్తి దేవరాజ్ గాలిపెల్లి స్వామి,ఊరిడి రాంరెడ్డి చిలివేణి మల్లేశం ఎర్రం దేవరాజ్ కంది రాజిరెడ్డి, సందేల సతీష్, చోక్కాల శ్రీనివాస్ ,అంబుల చంద్రయ్య, బొమ్మ తిరుపతి,బొమ్మ ఎల్లయ్య, ఎంబెరి దేవరాజు, ఎడెల్లి సుదర్శన్ కె.రాజ మల్లయ్య కట్ట రమేష్, పార్వతి సాయిలు,పార్వతి జంపయ్య,కుర్మ రవి,కుర్మ కుమార్ నాయకులు కార్యకర్తలు జిల్లా మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంతోషం వీడక ముందే...అనంతలోకాలలోకి

**- రిటైర్మెంట్ ఫంక్షన్ తెల్లవారే రోడ్డు ప్రమాదంలో మృతి**

**- కొడుకు ఉద్యోగంలో చేరకముందే...**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఉద్యోగం రిటైర్మెంట్ అయ్యానన్న సంతోషం పూర్తి కాకముందే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన సెంటినరీ కాలనీ లో పలువురిని కలిచివేసింది. సెంటినరీ కాలనీ కి చెందిన బానోత్ రాజు(59) గురువారం రాత్రి ద్విచక్ర వాహనం పై వెళ్లుతూ లారీని ఢీకొని మృతి చెందాడు. సింగరేణి ఆర్జీ-3 సివిల్ డిపార్ట్మెంట్ లో వాల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. సింగరేణి కారుణ్య నియామకంలో భాగంగా జనవరి లో రిటైర్మెంట్ అయ్యాడు. కొడుకు కు ఉద్యోగం వచ్చే క్రమంలో ఈ నెల 26న పదవి విరమణ ఫంక్షన్ ను సెంటినరీ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ లో బంధుమిత్రుల మధ్య ఘనంగా చేసుకున్నారు. ఫంక్షన్ ముగిసిన ఒక రోజు గడవక ముందే రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రాజు భార్య పతంగి గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపిటిసి గా పోటీ చేసి ఓడిపోయింది. రాజు ఐఎన్టియుసి యూనియన్ లో చురుకుగా పని చేస్తాడు. రాజు మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు ఎండి.మంజూరు, గంట వెంకటరమణారెడ్డి, కాటం సత్యం, ముస్త్యాల శ్రీనివాస్, కండె పోశం, ఎంపిటిసి కొప్పుల గణపతి, ఉడుత శంకర్, మాజీ వార్డ్ మెంబర్ తన్నీరు ప్రదీప్ లు సంతాపం వెళ్లబుచ్చారు. రామగిరి ఎస్సై కాట్రపు సందీప్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జులై 1 నుండి అమాల్లోకి కొత్త న్యాయ చట్టాలు

**సూర్య జగిత్యాల**

జులై 1 నుంచి కొత్త న్యాయ చట్టాలు అమల్లోకి రానున్నాయి.భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 531 సెక్షన్లు, భారతీయ న్యాయ సంహిత 358 సెక్షన్లు,భారతీయ సాక్ష్యం అధినియమం 170 సెక్షన్లతో నేర దర్యాప్తు,విచారణ ప్రక్రియ లో కీలక మార్పులు రానున్నాయి. మారిన చట్టాల ప్రకారం భాదితులు పోలీసు స్టేషన్ కు వెల్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా జరిగిన సంఘటనను ఫిర్యాదు చేయవచ్చు. జీరో ఎఫ్.ఐ.ఆర్ ప్రకారం ఏ వ్యక్తి అయినా పోలీసు స్టేషన్ పరిధి తో సంబంధము లేకుండా ఏ స్టేషన్లో అయినా ఫిర్యాదు చేయొచ్చు. అరెస్ట్ సందర్భాల్లో భాదితులు తమ సన్నిహితులకు, బంధువులకు తన పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. అరెస్టుల వివరాలను స్థానిక పోలీసు స్టేషన్ తో పాటు జిల్లా ప్రధాన కేంద్రాల్లో బహిరంగంగా ప్రదర్శిస్తారు. హెయమైన నేరాల్లో ఇక నుంచి ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరి. మహిళలు,చిన్నారులపై జరిగే నేరాల పరిష్కారానికి దర్యాప్తు 2 నెలల్లోనే పూర్తి కావాలి. ఇక సమన్లు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపచ్చు. మహిళా నేరాలకు సంబంధించి బాధితురాలి వా0గ్మూలాన్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాలి.వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలి. భాదితులతో పాటు నిందితులు కూడా ఎఫ్.ఐ.ఆర్.నకళ్లను ఉచితంగా పొందే వీలుంది.వీటితో పాటు పోలీసు రిపోర్ట్,ఛార్జ్ షీట్ ,స్టేట్మెంట్స్,ఇతర డాక్యుమెంట్లను 14 రోజుల్లోగా పొంద వచ్చును. కేసు విచారణలో అనవసర జాప్యాన్ని నివారణకు సకాలంలో న్యాయం అందేలా చెయడానికి న్యాయ స్థానాలు కూడా గరిష్టముగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేస్తాయి. మహిళలు,దివ్యంగులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులతో పాటు 15 ఏళ్ల లోపు పిల్లలు,60 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సున్న వారు పోలీసు స్టేషన్ కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది.వారు తామున్న చోటు నుంచే పోలీసుల సాయం పొందవచ్చు

## ఘనంగా పివి జయంతి

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ నాయకుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, భారత దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు చేసిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. ముఖ్యంగా కష్టకాలంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను తన తెలివితేటలతో, పరిపాలన దక్ష తతో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లిన గొప్ప పరిపాలనవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి, పరుశరామారావు, వంగ రామకృష్ణ, పాతకాల అనిల్, దొడ్డ శ్రీకాంత్, దొడ్డ నవీన్, సదానందం, మైస సాంబయ్య, యాట్ల అశోక్, రాజ్ కుమార్, రమేష్, సుధాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పీవీకి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారతరత్న,మాజీ ప్రధానవ ౦ంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవనంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు,మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ లు పీవీ నరసింహారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి దేశాభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని,తెలంగాణ రాష్ట్రంలోని మన కరీంనగర్ ముద్దుబిడ్డ కావడం గర్వకారణమన్నారు.



## రుద్రవరం సింగిల్విండో చైర్మన్ కు మంత్రి పొన్నం అభినందనలు

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం సింగిల్విండో చైర్మన్ రేగులపాటికృష్ణదేవ్ రావు ను శుక్రవారం కరీంనగర్ లో నిర్వహించిన కేడిసిసి బ్యాంక్ సర్వసభ్య సమావేశంలో రుద్రవరం సింగిల్విండో పరిధిలో రైతులకు ఉత్తమ సేవలందించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రేగులపాటి కృష్ణదేవ్ రావు ను అభినందించారు.

## ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు..

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పదోన్నతి కోసం 10 ఏళ్ల పాటు ఎదురు చూసి విసిగి పోయిన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని చెప్పడానికి ఈ పదోన్నతులే నిదర్శనం అన్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలతో కోటలు కట్టింది తప్ప ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతికాలలోనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి ప్రభుత్వ రంగ విద్యపై ఉన్న మమకారాన్ని చూపిం దని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలనే సదుద్దేశంతో నడుస్తున్న బడిబాట కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం హర్షణీ యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్య బోధన చేసి ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు.

## చొప్పదండి మున్సిపాలిటీలో ని సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ను 4వ వార్డు కౌన్సిలర్ చేపూరి హేమ కోరారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పనులు నిలచిపోవడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని దీని వలన ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారని అన్నారు.డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో చిన్న చిన్న వర్షాలకే రోడ్లు జలమయం ఆవుతున్నాయని, పెద్ద వర్షాలకు అయితే ఇండ్లు మునిగే పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని కమిషనర్ ను ఆమె కోరారు. అదేవిధంగా వర్షాకాలం వచ్చినందున సానిటేషన్ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని, దోమల నివారణ కై పట్టణంలోని పలు వార్డుల్లో నీటి నిలువలు లేకుండా చూడాలని, ఫాగింగ్, గడ్డి మందు చేయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను వేంటనే పరిష్కరించాలని ఆమె కోరారు.

## జీలుగతో భూసారం పెరుగుతుంది

**- ఏడిఏ గుండా సునీత**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

రైతులు తమ భూముల్లో భూసారం పెంపొందించేందుకు అంతర్గత పంటగా జీలుగ పంటను సాగు చేయాలని, దీని ద్వారా భూసారం పెరుగుతుందని హుజు రాబాద్ వ్యవసాయ శాఖ ఏడిఏ సునీత అన్నారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి, ఇప్పల నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీలుగ పంట సాగు వల్ల చౌడు నెలలు సారవంతం అవుతాయని, నీటి నిలువ పెరుగుతుందని, ఆ భూమిలో పండించే పంటలు అధిక దిగుబడి వల్ల వచ్చి రైతులు లాభాలు బాట పడతారని వివరించారు. రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించి ఇలాంటి పంటలను సాగు చేయడం వల్ల ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో చందుపట్ల సునీల్ కుమార్ రెడ్డి, ఏఈవో నరేష్, గూడూరు స్వామి రెడ్డి తదితరులు ఉన్నారు.